ఆర్టీసీ అధికారుల రూట్ సర్వే

ఎర్రగడ్డ, డిసెంబర్ 14: బోరబండకు బస్సుల సంఖ్యను పెంచే అంశంలో భాగంగా ఆర్టీసీ అధికారులు శనివారం రూట్ సర్వే నిర్వహించారు. ఎన్జీఓ కాలనీ నుంచి బోరబండ వరకు ప్రస్తుతం కొన్ని ట్రిప్పులు నడుస్తున్నాయని.. ట్రిప్పుల సంఖ్యను పెంచటంతో పాటు సకాలంలో గమ్య స్థానాలను చేరుకునేందుకు వీలుగా బస్సు రూట్‌ను తయారు చేయటం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. అధికారులతో పాటు 30 మంది కంట్రోలర్లు ప్రత్యేక బస్సులో ప్రయాణించి ఈ రూట్ సర్వేలో పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఆహ్వానం

సిటీబ్యూరో, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా స్నాతకోత్సవాలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించారు. శనివారం రాజ్‌భవన్‌కు వెళ్లిన ఏస్కీ బృందంలో జనవరిలో జరిగే 3వ స్నాతకోత్సవానికి హాజరు కావాలని కోరారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఏస్కీ డైరెక్టర్ డా. రామేశ్వర్‌రావు, ఏస్కీ చీఫ్ లక్ష్మీకాంత్‌రావు, జగన్మోహన్‌రెడ్డి, ఏ రాజు, తదితరులు ఉన్నారు.

పీడీ, పీఈటీల సమస్యలు పరిష్కరించాలి

ఖైరతాబాద్, డిసెంబర్ 14 : రాష్ట్రంలోని పీడీ, పీఈటీ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఫిజికల్ డైరెక్టర్, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్ కోరారు. శనివారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. నూతన క్రీడా పాలసీలో భాగంగా ప్రతి ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు పీఈటీ పోస్టులు మంజూరు చేయాలని, అందు కోసం ప్రత్యేక డీఎస్సీని నిర్వహించాలన్నారు. పాఠశాల క్రీడా నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులపై జరిగే దాడులను అరికట్టాలన్నారు.

చదువుకు మించిన ఆస్తి లేదు

కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం

సిటీబ్యూరో, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలను పెంచామన్నారు. షేక్‌పేటలోని సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. చదువుకు మించిన ఆస్తి లేదన్నారు. క్రీడల్లో కూడా రాణించాలన్నారు. 20 మంది క్రీడాకారులకు జూడో డ్రెస్‌లు కలెక్టర్ ఆధ్వర్యంలో అందిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు పెరుగుతున్నాయన్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో చట్టాలను కఠినంగా చేపడుతామని వివరించారు. నెల రోజుల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, ఆర్డీఓ సాయిరాం, కోటాజీ, బాలస్వామి, వెంకన్న, మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

శంషాబాద్ రూరల్: సంక్షేమ హాస్టల్ విద్యార్థులను ఉన్నతశిఖరాలకు ఎదిగే విధంగా తయారు చేయాలని రాష్ట్ర కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి సూచించారు. శనివారం ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జిలు 40 శాతం పెంచిన సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా తయారు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్, మాజీ సర్పంచ్ గణేష్ గుప్త, కౌన్సిలర్లు అజేయ్, ఆయిల్ కుమార్, జాంగీర్ ఖాన్, తహసీల్దార్ రవీందర్ దత్, హాస్టల్ వార్డన్ మదవ్ గౌడ్‌లతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కమర్షియల్‌ట్యాక్స్, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి,ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

భారత రాజ్యాంగం గొప్పది

ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం

నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్‌లో సావనీర్ ఆవిష్కరిస్తున్న హైకోర్టు జడ్జి మాధవిదేవి, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం

హిమాయత్‌నగర్, డిసెంబర్14: ప్రపంచంలోనే అత్యున్నత భారత రాజ్యాంగం గొప్పదని హైకోర్టు జడ్జి టి. మాధవిదేవి, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి, పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎల్.నరసింహారెడ్డి అన్నారు. శనివారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్‌లోని ఆడిటోరియంలో '75 ఏండ్ల భారత రాజ్యాంగం – గతం, భవిష్యత్‌లో సవాళ్లు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమూహారం కాదని,స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాలకు మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు.అన్ని విధాలా ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయమని తెలిపారు. 75 ఏండ్లుగా సామాజిక, ఆర్థిక, లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూనే ఉందన్నారు. పేద,ధనిక తేడాలేకుండా ఓటు హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛను నచ్చిన విధంగా పాటిస్తున్నామంటే.. రాజ్యాంగం ఇచ్చిన చలవేనన్నారు.న్యాయ విద్యార్థులు దేశంలో తమ బాధ్యత ఏమిటి అనే అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. విద్యార్థులు బాధ్యతతో మెలుగుతూ దేశ భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. అనంతరం కాలేజీ ముద్రించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండి యా బి.నరసింహ శర్మ, ఓయూ పీజీఆర్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.బి.రెడ్డి, వెస్ట్ బెంగాల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఈశ్వర భట్, ఓయూ లా విభాగం డీన్ డాక్టర్ విజయలక్ష్మి, బెంగళూర్ ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ అసోసీయేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.గంగిరెడ్డి, ప్రొఫెసర్ నందిని, రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ సభ్యురాలు డాక్టర్ జి.రమాదేవి, ప్రతినిధులు డాక్టర్ ఎ.దావీద్ అంబ్రోస్, డాక్టర్ రాధిక యాదవ్, డాక్టర్ డి.గణేష్ కుమార్, కాలేజీ డైరెక్టర్ నాగేశ్వరరావు, కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి గోవింద్ దేశ్‌ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు సన్మానం

అయ్యప్ప స్వాములు కాలినడకన శబరిమలై వెళ్లి అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారు. కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుంచి శబరిమలై మహా పాదయాత్రగా వెళ్లి విజయవంతంగా పాదయాత్రగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకొని శనివారం కాటేదాన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వాములు జయప్రకాష్, నర్సిరెడ్డి, రవి, వెంకటేష్ గురుస్వామి, రమేష్‌రెడ్డి గురుస్వామి, కిశోర్ స్వామి తదితరులను దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకున్నప్పుడే మనశాంతి, ప్రశాంతత లభిస్తాయని వెల్లడించారు. – మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 14:

బోరబండకు చెందిన 30 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి దర్శనం కోసం కాలి నడకన శబరిమలకు బయల్దేరారు. అక్కడ దర్శనం అనంతరం వారంతా బోరబండకు చేరుకున్నారు. బబ్లుగౌడ్, బాలుయాదవ్‌ల నేతృత్వంలో ఈ యాత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా బోరబండ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో కమిటీ వారు వారందరినీ సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.లక్ష్మణ్‌గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. – ఎర్రగడ్డ, డిసెంబర్ 14:

సమావేశంలో మాట్లాడుతున్న గోపీనాథ్

ఏపీలో అధికార పార్టీ నేతల దౌర్జన్యం

ఖైరతాబాద్, డిసెంబర్ 14 : ఆంధ్రప్రదేశ్‌లో మద్యం షాపులు నిర్వహించే వ్యాపారులపై అధికార పార్టీ నేతలు దౌర్జన్యాలు చేస్తున్నారని ఏపీ లిక్కర్ షాపుల బాధితుల అసోసియేషన్ ప్రతినిధి మారం గోపీనాథ్ తెలిపారు. శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో మద్యం షాపుల కోసం టెండర్లు నిర్వహించగా, లాటరీ పద్ధతిలో తాము లిక్కర్ షాపులు పొందామన్నారు. అయితే ఏర్పాటు చేసుకోవాలంటే స్థానిక అధికార పార్టీ నాయకులు రాజకీయ దురుద్దేశ్యంతో షాపులు తెరవనియడం లేదని, తెరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరింపు కాల్స్ చేస్తున్నారన్నారు. ఏపీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 35మందికి రూ.25లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, పేద, మధ్యతరగతి ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
– హిమాయత్‌నగర్,డిసెంబర్14:

స్థానిక సమస్యలు పరిష్కరిస్తాం

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 14: ముస్లిం శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి శనివారం ఆయన ముస్లిం శ్మశానవాటికలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల మహమ్మదీయ మసీదు కమిటీ ఇచ్చిన వినతిపత్రం ప్రకారం, శ్మశానవాటికలో రోడ్డు, లైట్లు, తాగునీరు, పారిశుధ్య సమస్యలు ఉన్నాయని గుర్తించామని అన్నారు. త్వరితగతిన అభివృద్ధి పనులను చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తాను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. చనిపోయిన అనంతరం వచ్చేది శ్మశాన వాటికకేనని, అందుకే అక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జావెద్, కార్యదర్శి అన్వర్, ఫహీం, అబ్బాస్, జహంగీర్, శాబుద్దీన్, హుస్సేన్, రుక్ముద్దీన్, నుస్రత్, షకీల్, కె.లక్ష్మిపతి, వెంకటేశన్‌రాజు, వెంకటరమణ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

కోకాపేటలో నిర్మించిన కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంచిరేవుల, మణికొండ గ్రామాల నుంచి డోలు వాయిద్యాలతో సభకు భారీగా తరలివెళ్తున్న కురుమలు

కురుమల సభలో సీఎం రేవంత్‌రెడ్డికి గదను బహూకరిస్తున్న బండ సూరి

దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి తరలిన కురుమలు

గత ప్రభుత్వ హయాంలో కురుమల ఆత్మగౌరవాన్ని గుర్తిస్తూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదు ఎకరాల భూమితో పాటు ఐదు కోట్ల నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కురుమల ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభించేందుకు వారం రోజులుగా చురుకుగా ఏర్పాట్లు చేపట్టింది. ఈ క్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం నేతృత్వంలో శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు గండిపేట మండలం నుంచి భారీ ఎత్తున కురుమ కులస్తులు కోకాపేట్‌లో జరిగిన సభకు హాజరయ్యారు. మండల పరిధిలోని మణికొండ, మంచిరేవుల, బండ్లగూడ, ఖానాపూర్, వట్టినాగులపల్లి, పుప్పాలగూడ, తదితర గ్రామాల నుంచి ఆయా గ్రామాల కురుమ సంఘాల ఆధ్వర్యంలో కుటుంబాల సమేతంగా ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివెళ్లారు. మణికొండ, మంచిరేవుల, పుప్పాలగూడ గ్రామాల నుంచి కోకాపేట్‌కు తరలివెళ్లే దారిలో నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కురుమ సంఘం సభ్యులు డోలు వాయిద్యాలతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. గండిపేట మండలం నుంచి దాదాపు నాలుగు వేల మంది కురుమలు హాజరైనట్లు మండల కమిటీ అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు భాస్కర్ తెలిపారు. – మణికొండ, డిసెంబర్ 14:

రక్తదాన శిబిరం

మంచుకొండ ఫౌండేషన్, పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో పంజాగుట్టలోని ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంచుకొండ ప్రకాశం, దివంగత ప్రధాని పీవీ నరసింహారావు ముని మనమరాలు, ట్రస్ట్ ప్రధాన మధులికతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితులు మెరుగపర్చడానికి పీవీ తీసుకొచ్చిన సంస్కరణలు వెలకట్టలేనివన్నారు. ఆయన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ సంస్థల డైరెక్టర్లు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. – ఖైరతాబాద్, డిసెంబర్ 14

ఘనంగా నవగ్రహాల విగ్రహ ఆవిష్కరణ

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 14 :శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్టు కాలనీలో నవగ్రహాల విగ్రహ ఆవిష్కరణను కాలనీ వాసులు శనివారం ఘనంగా నిర్వహించారు. రెండునెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఆలయాన్ని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వై సురేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సంజేయ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు భిక్షపతి, బి రమేష్, వెంకటేశ్,గణేష్, శ్రావణ్‌గౌడ్, దిలీఫ్, అనీల్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతనంగా నవగ్రహాల విగ్రహ ఆవిష్కరణతో పాటు శివపంచాయతన సమేత ఆలయాని ఆవిష్కరించారు.ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో మట్టిపోసి చదును చేస్తున్న అక్రమార్కులు

హైడ్రా కమిషనర్ ఆదేశాలు బేఖాతర్

హిమాయత్‌సాగర్ చెరువులో ఎఫ్‌టీఎల్‌లో మట్టిపోసి చదును చేస్తున్న అక్రమార్కులు పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్,వాటర్‌బోర్డు అధికారులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 14 : హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కొందరు అక్రమార్కులు మట్టిని పోసి చదును చేస్తూ ఆక్రమిస్తున్నారు. దీనిపై దృష్టి సారించిన హైడ్రా కమిషనర్ రంగానాథ్ స్వయంగా ఇటీవల హిమాయత్‌సాగర్ చెరువును సందర్శించి చెరువులో జరుగుతున్న అక్రమాలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో యధేచ్ఛగా మట్టితో పాటు రాళ్లు ఇతర వ్యర్థాలతో చెరువును కబ్జా చేస్తున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూడు రోజుల క్రితం హిమాయత్‌సాగర్ చెరువును పరిశీలించి మట్టిపోస్తున్న స్థలాన్ని పరిశీలించారు. చెరువులో మట్టితో పాటు ఇతర వాటిని వేస్తు చెరువు కబ్జా చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఆక్రమణ పనులు యధాతథంగా కొనసాగుతున్నాయి.

పట్టించుకొని ఇరిగేషన్, రెవెన్యూ, వాటర్ బోర్డు అధికారులు

హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలలో అక్రమార్కులు మట్టినిపోసి నింపుతున్న ఇరిగేషన్, రెవెన్యూ,హైదరాబాద్ వాటర్‌బోర్డు అధికారులు పట్టించుకోకపోవడంతో వారి ఆటలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. దాదాపు చెరువు పరిధిలో భూములను ఆక్రమించుకుంటున్నారు. పెద్దలు కబ్జా చేస్తున్నా పట్టించుకోని అధికారులు పేదలు చిన్నపాటి ఇండ్లు నిర్మాణం చేసుకుంటే వాటిని కూల్చివేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువును ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సేవ చేయడానికి యువత ముందుకు రావాలి

సికింద్రాబాద్: పేదలకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం దాగి ఉందని ప్రముఖ న్యాయవాది పాక నవీన్‌బాబు అన్నారు. ఇన్‌స్పైరింగ్ యూత్ ఫౌండేషన్ సంస్థను శనివారం ప్రారంభించిన సందర్భంగా ఆయన వారాసిగూడలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు రాజ్యాంగం, దేశ, రాష్ట్ర పాలన, విధి విధానాల గురించి వివరించడం ఎంతో అవసరమని అన్నారు. వాటితో పాటు పేదవారికి న్యాయ సూచనలు, సలహాలు ఇవ్వడం, విద్య, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, యువతను చైతన్య పరచడం సంస్థ ఉద్దేశమన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 265 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
R.Bhaskar Naik and Others ...OPPONENTS
NOTICE
2. K. Mahesh S/o K.Ramulu Naik, Aged: 31 years, Occ: Assistant Engineer,O/o E.E Housing Division-01, G.H.M.C, Hydrabad.
3. P.Jangaiah S/o P.Buggaiah, Aged: 57 years, Occ: Assistant Engineer,O/o E.E Housing Division-01, G.H.M.C Hydrabad.
4. T.Durga Prasad S/o T.Bala Krishna, Aged: 34 years, Occ: Assistant Engineer,O/o E.E Housing Division-03, G.H.M.C Hydrabad.
...Opponents No.all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

నిరుద్యోగ యువతకు శిక్షణ

అమీర్‌పేట్: టెక్ మహేంద్ర ఫౌండేషన్ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడమీ (హైదరాబాద్) తరపున నిరుద్యోగ యువతకు సప్లై చైన్ మేనేజ్‌మెంట్, వేర్ హౌస్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో స్కాలర్‌షిప్‌తో కూడిన ప్లేస్‌మెంట సహకారాన్ని అందిస్తోంది. ఐటీఐ, డిగ్రీ, పీజీ అర్హతలున్న 19 నుంచి 28 ఏండ్ల మధ్య వయసున్న యువతకు అవకాశం ఉన్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు ఎర్రగడ్డ రైతుబజార్ ఎదురుగా ఉన్న (మెట్రో పిల్లర్ నంబర్–ఎ 980) సెయింట్ థెరిస్సా చర్చి కాంపౌండ్‌లో ఉన్న టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడమీ ఫర్ లాజిస్టిక్స్ కార్యాలయంలో లేదా 73373 32606లో సంప్రదించాలని ప్రాజెక్ట్ మేనేజర్ దీప్తి కోరుతున్నారు.

అగ్నిప్రమాదాలు సంభవిస్తే, మంటల నియంత్రణపై సనత్‌నగర్ అగ్నిమాపక అధికారులు శనివారం సనత్‌నగర్ ఈఎస్ఐసీ వైద్య కళాశాలలో అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో సనత్‌నగర్ అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్‌మెన్ ఎనపోతుల రాజు తన సిబ్బందితో కలిసి నిర్వహించిన ప్రత్యక్ష విన్యాసాలు, సూచనలు వైద్యులు, అధికారులు, సిబ్బంది ఆసక్తిగా గమనించారు. కార్యక్రమంలో భాగంగా మంటలు చెలరేగేందుకు గల కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.– అమీర్‌పేట్

మార్మోగిన అయ్యప్ప స్వామి నామస్మరణం

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 14: స్వామియే శరణం అయ్యప్ప అంటూ మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతం శనివారం భక్తిభావంతో మార్మోగింది. అయ్యప్ప స్వాములు 18వ మహాపడి పూజను నిర్వహించారు. ఈ పూజల్లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాపడి పూజలో 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించి స్వామి వారికి పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించారు. సన్నిధానం స్వాములు ఏర్పాటు చేసిన భిక్షలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.